# కృషి విజ్ఞాన కేంద్రంలో విత్తనాలు పంపిణీ కార్యక్రమం.



**కురుపాం జూలై 04 పెన్ పవర్.** మండలంలో గల రస్త కుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రంర డిబిటి బయోటెక్ కిసాన్ హబ్ ప్రాజెక్టు కింద శుక్రవారం నాడు విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎం అనంత్ విహారి. ఆధ్వర్యంలో రైతులకు టి సి.జి.ఎస్ 1694 వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డా.ఎం. అనంత విహారి మాటలాడుతూ టి.సి.జి. ఎస్ 1694 రకం ఎంతో మేలైన రకమని సకాలంలో తగిన ఎరువులు అందిస్తే పంట ఆశాజనకంగా ఉంటుందని అన్నారు మరుయు పంటలో సమగ్ర పంట నిర్వహణ అంశంపై అలాగే.ఎరువులను తగిన మోతాదులో వెయ్యాలని.రైతులకు వివరించారు.అనంతరం రైతులకు జీవన ఎరువులు,కర్ర పత్రాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో డా.ఎస్ దురుయా కే వి కే సమన్వయకర్త,డా. అనంత విహారి,యువ రంజని,యపీ -1మరియు రైతులు మరియు రైతులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# గుమ్మలక్ష్మీపురం ప్రజల తాగునీటి కల ఎప్పటికి నెరవేరుతుంది.



**గుమ్మలక్ష్మీపురం జూలై 03 పెన్ పవర్..** మండలం,లో గుమ్మలక్ష్మీపురం గ్రామంలో 70 లక్షలతో 90000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ తొమ్మిది లక్షల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి ట్యాంకు పనులు నిలిచిపోవడం బాధాకరమని మాజీ సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్ అన్నారు.ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ,మంచినీటి ట్యాంకు మంజూరైన విషయం అందరికీ తెలిసిందే,అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రక్షిత మంచినీటి పథకం ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోవడం అత్యంత విచారకరం,ఈ పథకం పూర్తయితే గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని,కేవలం మూడు నెలల్లోనే ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా ప్రారంభమవుతుందని ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూశారు.అయితే ప్రస్తుతం పనులు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజల ఆశలు అర్థాంతరంగా మిగిలిపోయాయి.సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం,కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడం వల్లే పనులు నిలిచిపోయాయని తెలుస్తోంది.కారణం ఏదైనా కావచ్చు,కానీ దాని భారాన్ని మాత్రం అమాయక ప్రజలే మోస్తున్నారు.ముఖ్యంగా వేసవి కాలంలో స్వచ్ఛమైన తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ సమయంలో అభివృద్ధి పనులు నిలిచిపోవడం బాధాకరమని ప్రజల ప్రాథమిక హక్కైన తాగునీటిని అందించే ఈ కీలక పథకాన్ని నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదు.ప్రభుత్వాలు మారినా,అధికారులు మారినా,ప్రజల అవసరాలు మాత్రం మారవు.అభివృద్ధి పనులు రాజకీయాలకు అతీతంగా,ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఉంచుకొని వేగంగాపూర్తికావాలి.జిల్లా కలెక్టర్,సంబంధిత శాఖ ఉన్నతాధికారులు మరియు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి,పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరించి, రక్షిత మంచినీటి పథకం పనులు ముందుకు సాగే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు ఆయన కోరారు.

# విజ్ఞాన్ దువ్వాడలో కెరీర్ అభివృద్ధిపై అలుమ్ని టాక్



**కూర్మన్నపాలెం : పెన్ పవర్, జులై 03**

విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆటానమస్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో బియాండ్ బీటెక్ రాబోయే 20--30 సంవత్సరాలకు విజయవంతమైన కెరీర్‌ను ఎలా నిర్మించుకోవాలి అనే అంశంపై అలుమ్ని టాక్‌ను శుక్రవారం ఆర్థర్ శామ్యూల్ ల్యాబ్‌లో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి, ఇన్ఫోసిస్‌లో సిస్టమ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఎస్. తరుణ్ కుమార్ ముఖ్య వక్తగా పాల్గొన్నారు. తన వృత్తి జీవితంలోని అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ కెరీర్ ప్రణాళిక, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, పరిశ్రమ అవసరాలు, ఉన్నత విద్య అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, దీర్ఘకాలిక వృత్తి వికాసం వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు. నేటి వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో విజయవంతమైన కెరీర్‌ను నిర్మించుకోవాలంటే నిరంతర అభ్యాసం, బలమైన సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, మార్పులకు అనుగుణంగా మలుచుకునే సామర్థ్యం అత్యంత అవసరమని ఆయన విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ప్రశ్నోత్తరాల ద్వారా వక్తతో చురుకుగా మమేకమయ్యారు. ఈ పరస్పర చర్చ ద్వారా పరిశ్రమలో నెలకొన్న తాజా ధోరణులు, ఉపాధి అవకాశాలు, ఐటీ రంగంలో విజయానికి అవసరమైన నైపుణ్యాలపై విద్యార్థులు ప్రత్యక్ష అవగాహన పొందారు. అనంతరం వక్తకు జ్ఞాపికను అందజేసి కళాశాల తరఫున ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & డేటా సైన్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ హెడ్ డా. జె. పీటర్ ప్రవీణ్, డా. పి. విశ్వేశ్వరరావు, డా. గౌరీ శంకర్ నాయక్ సమన్వయం చేశారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్, రెక్టర్ డా. వి. మధుసూదన రావు, ఏఐ & డీఎస్ విభాగాధిపతి డా. టి. వి. మధుసూదన రావు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, పూర్వ విద్యార్థులతో ఇటువంటి పరస్పర కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని, వారి కెరీర్ నిర్మాణానికి ఇవి ఎంతో దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులోనూ విద్యార్థులను పరిశ్రమకు సిద్ధం చేసే లక్ష్యంతో ఇలాంటి అలుమ్ని మరియు ఇండస్ట్రీ--అకాడెమియా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామన్నారు.

# వాహనాలకు దిక్కూచి మెకానిక్కులు.

**చింతపల్లిలో అట్టహాసంగా 'ప్రపంచ టూ-వీలర్ మెకానిక్స్ దినోత్సవం.**

**ఆకట్టుకున్న బైక్ ర్యాలీ.**

**రోగులకు పండ్ల పంపిణీ.**

**వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న అన్నవరం ఎస్సై సాయిరామ్.**



**చింతపల్లి పెన్ పవర్ జూలై 3.**దైనందిన జీవితంలో ద్విచక్ర వాహనాల వినియోగం అనివార్యమైన ప్రస్తుత తరుణంలో,ఆ వాహనాలకు ప్రాణం పోస్తూ, మన ప్రయాణాలను సురక్షితంగా గమ్యం చేర్చే మెకానిక్‌ల సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం. చేతులకు గ్రీజు అంటుకున్నా, అహర్నిశలు శ్రమించి మరమ్మతులకు గురైన బండిని సైతం పరుగులెత్తించే వారి నైపుణ్యం వల్లే నేడు ప్రజల దైనందిన జీవితం సాఫీగా సాగుతోంది. ?ఇదే స్ఫూర్తితో, ప్రపంచ టూ-వీలర్ మెకానిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని చింతపల్లిలో మెకానిక్‌ల ఆధ్వర్యంలో వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మెకానిక్స్ యూనియన్ అధ్యక్షుడు మాకిరెడ్డి అప్పారావు పిలుపు మేరకు స్థానిక మెకానిక్‌లంతా ఏకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా హనుమాన్ జంక్షన్ నుంచి అంతర్ల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. 'జై మెకానిక్.. జై జై మెకానిక్' అంటూ చేసిన నినాదాలు, వృత్తి పట్ల వారికున్న అంకితభావాన్ని, ఐకమత్యాన్ని చాటిచెప్పింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నవరం ఎస్సై సాయిరామ్ హాజరయ్యారు. సామాజిక బాధ్యతను చాటుకుంటూ స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు ఎస్సై చేతుల మీదుగా పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం యూనియన్ సభ్యులు కేక్ కట్ చేసి, చిన్నారులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సీనియర్ మెకానిక్ భాషా మాట్లాడుతూ.. మెకానిక్‌లకంటూ ప్రత్యేకంగా ఒక రోజు ఉండటం శుభ పరిణామమనీ, అందరూ స్నేహభావంతో మెలగాలని, ఎలాంటి కష్టమొచ్చినా సమస్యలను సమష్టిగా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. యూనియన్ సభ్యుడు శేఖర్ మాట్లాడుతూ వృత్తిని నేర్పిన గురువుల పట్ల, తోటి మెకానిక్‌ల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవంగా వ్యవహరించాలంటూ అలనాటి స్మృతులను నెమరువేసుకున్నారు. కస్టమర్లతో స్నేహపూర్వకంగా ఉంటూ, వారికి నమ్మకమైన సేవలు ఎలా అందించాలో మరో సభ్యుడు సాయి వివరించారు.?ఈ కార్యక్రమంలో చింతపల్లి మండలానికి చెందిన మెకానిక్ సోదరులతో పాటు సీనియర్ మెకానిక్‌లు లోవరాజు, ప్రకాష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టు మండలంలో పిజిఆర్ఎస్ షెడ్యూల్



మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే ధర్మారావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 03.**అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రతి సోమవారం ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం మండలంలో నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే ధర్మారావు తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సచివాలయాల వారిగా జూలై 6న లక్ష్మీపురం, జూలై 13న వనగుమ్మ, జూలై 20న కిలగాడ, జూలై 27న బాబుశాల, ఆగస్టు 03 పెద్దగూడ, జోలపుట్టు ఆగస్టు 10, కరిముఖిపుట్టు ఆగస్టు 17, బూసిపుట్టు ఆగస్టు 24, బంగారుమెట్ట ఆగస్టు 31, కుమడ సెప్టెంబర్ 07, దారేలా సెప్టెంబర్ 21, బరడ సెప్టెంబర్ 28, జర్జుల అక్టోబర్ 05, ఏనుగు రాయి అక్టోబర్ 12, మాకవరం అక్టోబర్ 19, బుంగాపుట్టు అక్టోబర్ 26, కించాయిపుట్టు నవంబర్ 02, సుజనకోట నవంబర్ 09. పైన పేర్కొన్న షెడ్యూల్లో ప్రకారం పిజిఆర్ఎస్ ఆయా రోజులో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30నిమిషాల వరకు పిజిఆర్ఎస్ ఉంటుందని ఎంపీడీవో ధర్మారావు పేర్కొన్నారు. కాగా పిజిఆర్ఎస్ లో మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు పాల్గొంటారని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గిరిజన విద్యార్థినికి జిల్లా కలెక్టర్ ఆర్థిక భరోసా,

**నెల్లూరు జువీ=హా లో సీటు సాధించిన స్వప్నకు అండలి**

**దుంబ్రిగూడ, పెన్ పవర్ జులై: 03,** జిల్లా కలెక్టర్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఉన్నత చదువులకై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న గిరిజన విద్యార్థిని దుంబ్రిగుడ మండలం, తూటంగి పంచాయతీ, బుల్లగెడ్డ గ్రామానికి చెందిన కొర్ర కేశవరావు కుమార్తె కొర్ర సోప్నా గిరిజన విద్యార్థినికి నేనున్నానంటూ జిల్లా కలెక్టర్ ఆర్థిక భరోసా ఇచ్చి అండగా నిలిచారు. మండలం కు చెందిన తూటంగి పంచాయతీ, బల్లగెడ్డ గ్రామానికి చెందిన కొర్ర స్వప్న అనే విద్యార్థినికి నెల్లూరులోని ప్రతిష్టాత్మక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (జువీ=హా) లో సీటు సాధించింది. అయితే, ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండటంతో పైచదువులకు అయ్యే ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.?విద్యార్థిని ప్రతిభను, కుటుంబ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించారు. స్వప్న ఉన్నత చదువులకు ఎటువంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో ఆమెకు ఆర్థిక భరోసా కల్పించారు. చదువు నిమిత్తం అవసరమైన ఆర్థిక సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

?"పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదు. స్వప్న లాంటి ప్రతిభావంతులైన గిరిజన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని అన్నారు.జిల్లా ?కలెక్టర్ చూపిన ఉదారతపై విద్యార్థిని స్వప్న, ఆమె తల్లిదండ్రులు మరియు బల్లగడ్డ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# రాజముద్రతో రెవిన్యూ పట్టాల పంపిణీ కార్యక్రమం.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 3.** చింతపల్లి మండలం, కొమ్మంగి పంచాయితీ కొలపరి గ్రామంలో రాజముద్రతో ముద్రించిన రెవెన్యూ పట్టాల పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం డిప్యూటీ తహసిల్దార్ బాలు దొర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఎసిఏ చైర్పర్సన్ గేమ్మెలి అబ్బాయి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో రైతులందరికీ పట్టాదారు పాసు పుస్తకాలను రాజముద్రతో పంపిణీ చేయడం రైతులకు కూటమి ప్రభుత్వం ఇచ్చే గౌరవం అన్నారు. పట్టాదారు పాసుపుస్తకం ఏ రైతు పేరున అయితే ఉంటుందో అదే రైతుకు రాజముంద్రితో పంపిణీ చేయడంతో రైతుల్లో ఆనందం నెలకొందన్నారు. మండలంలో రి సర్వే చేసి ప్రతి ఒక్క రైతులకు రాజముంద్రి కలిగిన పట్టాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ చెన్నకేశవ, కొమ్మంగి పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చల్లంగి సురేష్ బాబు, ఉపాధ్యక్షులు ముర్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ వంతల బాబురావు, ఐ టి డి పి ఇన్చార్జి మహేంద్ర, సీనియర్ నాయకులు ఎం. బుజ్జి బాబు, బూత్ ఇన్చార్జిలు పి రమేష్, కే దాసు, వి చంటిబాబు, వి సుధీర్, మూలగరువు మరియు కొలపరి గ్రామ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నిర్మాణ కమిటీ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకుడు-ఢిల్లీ సనపల



**గాజువాక :పెన్ పవర్, జూలై 03:**విశాఖపట్నంలోని జగదాంబ దాస్పల్ల హోటల్లో నిర్వహించిన జనసేన పార్టీ నిర్మాణ కమిటీ నమోదు కార్యక్రమంలో సామాజిక సేవకుడు, జనసేన పార్టీ యువనాయకుడు ఢిల్లీ సనపల పాల్గొని, తన బయోడేటా మరియు పార్టీ కోసం ఇప్పటివరకు నిర్వహించిన సేవా కార్యక్రమాల వివరాలను జనసేన పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ నిర్మాణ కమిటీ అబ్జర్వర్, మాజీ మంత్రి కొణతల రామకృష్ణకి అందజేశారు.

ఈ సందర్భంగా కొణతల రామకృష్ణ మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో కృషి చేస్తూ సేవలందిస్తున్న కార్యకర్తలను గుర్తించి, వారికి సముచిత గుర్తింపు కల్పించాలనే ఉద్దేశంతో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిర్మాణ కమిటీల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.

అనంతరం ఢిల్లీ సనపల సమర్పించిన బయోడేటా, పార్టీ కోసం నిర్వహించిన సేవా కార్యక్రమాల వివరాలను పరిశీలించిన కొణతల రామకృష్ణ ఆయన సేవలను అభినందిస్తూ, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న వారికి తప్పకుండా సముచిత స్థానం లభిస్తుందని, భవిష్యత్తులో పార్టీ అధిష్ఠానం వారి సేవలను గుర్తించి తగిన బాధ్యతలు అప్పగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి అండగా : పల్లా



**గాజువాక :పెన్ పవర్, జూలై 03:**పారిశ్రామిక ప్రాంతం అక్కిరెడ్డిపాలెంలో నివాసముంటున్న వృద్ధ దంపతులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కుమారులను కోల్పోయి తీవ్ర విషాదంలో మునిగిపోయిన సంగతి విధితమే.అనారోగ్యం, వృద్ధాప్యం సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న ఆ కుటుంబ దుస్థితిని తెలుసుకున్న గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం ద్వారా ఇంటి మంజూరుకు చర్యలు తీసుకోవడంతో పాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మృతి చెందిన వారి కుమారులకు సంబంధించిన సంస్థల నుంచి రావాల్సిన బకాయిలు, ఇతర ప్రయోజనాలు కుటుంబానికి అందేలా సంబంధిత అధికారులతో, సంస్థలతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. పెద్ద కుమారుడిలా అండగా ఉంటానని, తెలుగుదేశం పార్టీ కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందిలి అంటూ పల్లా శ్రీనివాసరావు ఆ వృద్ధ దంపతులకు భరోసా ఇచ్చారు.

## ఓటర్ సమగ్ర సవరణ పై ప్రత్యేక కార్యక్రమం




**గాజువాక ;పెన్ పవర్, జూలై 03:**జీవీఎంసీ 66 వార్డు అజీమాబాదులో దీన యూత్ ఉర్దూ స్కూల్లో ఎస్ ఐ ఆర్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్రత సవరణ పై ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేశారు .మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు , అధ్యక్షుడు ఫారుక్ శుబ్లె నేతృత్వంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ హెల్ప్ డిస్క్ ఎస్ ఐ ఆర్ పైన నియోజవర్గం పరిధిలో అన్ని బూత్ డేటాలు పొందుపరచడం జరిగింది,

ఈ కార్యక్రమంలో66వార్డ్ టీడీపీ అధ్యక్షుడు, గోమాడ వాసు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇంతియాజ్ భాష, జనరల్ సెక్రెటరీ, రబ్బాని, కమిటీ సభ్యులు, ప్రకాష్, రఫీ, ఆన్సర్ వల్లి, సీనియర్ నాయకుడు, లక్ష్మణరావు, జహీర్, నళిని, వెంకటలక్ష్మి, పద్మ, పాల్గొని, హెల్ప్ డెస్క్, ఓటర్ సమగ్రత సాయి సహకారాలు అందిస్తున్నారు, ( బాబా సాహెబ్ అంబేద్కర్ గారు కల్పించిన ఈ ఓటు హక్కు ని కాపాడుకుందాం, ప్రతి మనిషికి ఓటు జన్మ హక్కుగా భావించి ఈ సమగ్రత సర్వేలో భాగస్వాములు అవుతాం అని

మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి, 66 వార్డు, గాజువాక నియోజవర్గం

## 4, 5 తేదీల్లో అన్ని సచివాలయాల్లో ఎస్ఐఆర్ ప్రత్యేక క్యాంపెయిన్



### ఎన్యుమరేషన్ ఫారాలు తప్పనిసరిగా సమర్పించాలి: కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

పద్మనాభం మండలం జూలై 3(పెన్ పవర్): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు ఈ నెల 4, 5 తేదీల్లో జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు.

బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇప్పటికే ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసిన ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలను ప్రజలు పూర్తిగా నింపి, సంతకం చేసి సంబంధిత బీఎల్ఓలకు లేదా సమీప గ్రామ, వార్డు సచివాలయాల్లో శని, ఆదివారాల్లో తప్పనిసరిగా అందజేయాలని ఆయన కోరారు.

ఎన్యుమరేషన్ ఫారం అందుకున్న ప్రతి ఓటరు దానిని పూర్తి చేసి సమర్పించడం అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఫారాలు సమర్పించకపోతే ఓటరు జాబితాలో పేరు నమోదు ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక క్యాంపెయిన్ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి లేదా ఓటరు జాబితాలోని వివరాలపై ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు, వివరణలు ఉంటే సంబంధిత అధికారులు సచివాలయాల్లో అందుబాటులో ఉండి వాటిని నివృత్తి చేస్తారని తెలిపారు.

జిల్లాలోని అర్హులైన ఓటర్లందరూ ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో సమర్పించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పిలుపునిచ్చారు. మరియు పద్మనాభం తాసిల్దార్ దాడిశెట్టి శైలజ పద్మనాభం మండలంలో ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు పత్రిక ద్వారా తెలియజేశారు

## నాతవరం మండల ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి భారీ విరాళం...



- ఎన్ఆర్ఐ సోదరుల సహకారంతో విద్యార్థులకు లక్ష రూపాయల విలువైన సామగ్రి పంపిణీ.....
- రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడమే లక్ష్యం ....
- మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్.....

**నాతవరం,పెన్ పవర్ (జూలై 03)** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పిస్తే వారు అత్యున్నత స్థాయికి ఎదగగలరనే నమ్మకంతో ముందుకు వస్తున్న దాతలు విద్యారంగ అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని నాతవరం మండల అభివృద్ధి అధికారి ఎం. సత్య శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన నాతవరంలో గల ప్రైమరీ మోడల్ పాఠశాలలో ఎన్ఆర్ఐ సోదరులు శెట్టి సతీష్,స్వామి నాయుడు ఆధ్వర్యంలో, కీర్తిశేషులు శెట్టి రాజులు నాయుడు జ్ఞాపకార్థం సుమారు రూ.1 లక్ష విలువైన పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి, కుర్చీలు,టేబుళ్లను మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎంపీడీవో ఎం. సత్య శ్రీనివాస్,మండల విద్యాశాఖ అధికారులు బ్రహ్మాజీ, కామిరెడ్డి వరహాల బాబు చేతుల మీదుగా విద్యార్థులకు ఈ సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గత ఏడాది నుంచి నాతవరం మండల ప్రాథమిక పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయ బృందం సేవలందిస్తోందని, పాఠశాలను ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇటీవల నాతవరం గ్రామానికి వచ్చిన ఎస్పై తారకేశ్వరరావు, సామాజిక సేవా సంస్థ ఖూ= టీం, శెట్టి రాజులు నాయుడు సన్స్, పైల వెంకు నాయుడు సన్స్ తదితరులు కలిసి పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు.ఆ ప్రణాళికలో భాగంగా ఈ ఏడాదిలోనే విద్యార్థుల కోసం అవుట్‌డోర్ ఆట వస్తువులు, కంప్యూటర్లు, పాఠశాల ప్రాంగణంలో గార్డెనింగ్, ప్రముఖుల విగ్రహాల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. దాదాపు రూ.10 లక్షల విలువైన ఈ పనులను దాతల సహకారంతో త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.రాబోయే మూడు సంవత్సరాల్లో నాతవరం మండల ప్రాథమిక పాఠశాలను రాష్ట్రంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన విద్యాసంస్థగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయ బృందం, ఎస్పై తారకేశ్వరరావు, ఖూ= టీం, శెట్టి రాజులు నాయుడు సన్స్, పైల వెంకు నాయుడు సన్స్, గ్రామ పెద్దలు సమిష్టిగా కృషి చేస్తున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మూర్తిబాబు, మండల విద్యాశాఖ అధికారులు బ్రహ్మాజీ, కామిరెడ్డి వరహాల బాబు, పాఠశాల కమిటీ చైర్మన్ పోలవరపు నాగు,ప్రధానోపాధ్యాయురాలు మృదుభాషిణి, ఉపాధ్యాయులు పైల వరహాల బాబు, ఎస్. జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఆర్ కళాశాల విద్యార్థి అనిల్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి.

- బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలి.
- గిరిజన విద్యార్థి సంఘం( జి ఎస్ యు ) డిమాండ్.

**చింతపల్లి పెన్ పవర్ జూలై 3.** చింతపల్లి స్థానిక ఏపీఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న గిరిజన విద్యార్థి సిదెరి అనిల్ (17)మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, దీనిపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిదే మాధవరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం మొయ్యలగుమ్మి గ్రామానికి చెందిన సిదెరి అనిల్ ఉన్నత చదువుల కోసం ఇటీవలే చింతపల్లి ఏపీఆర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరాడు. అయితే, కళాశాలలో అడుగుపెట్టిన కొద్ది రోజులకే శుక్రవారం నాడు అనిల్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కళాశాల యాజమాన్యం ప్రకటించడం పట్ల మాధవరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ?విద్యార్థి ఆకస్మిక మృతి వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని, మరణానికి దారితీసిన వాస్తవ కారణాలపై నిష్పాక్షి కంగా విచారణ జరగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంది వచ్చిన కొడుకు అకస్మాత్తుగా మృత్యువాత పడటంతో ఆ గిరిజన కుటుంబం తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి భారీ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఆ గిరిజన కుటుంబానికి తగిన న్యాయం చేయాలని మాధవరావు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పార్థు, అనిల్, బాబుజి, కుమార్, చంటి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.




## చింతపల్లి డిగ్రీ కళాశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 3.** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2007 నుండి 20 26 సంవత్సరాలు మధ్య విద్యను అభ్యసించిన విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సారథ్యం వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి మరియు విద్యార్థుల సత్ప్రవర్తన వివిధ ఉన్నత స్థానాలలో ఉన్న విద్యార్థులను ఆమె అభినందించారు. కొంతమంది పూర్వ విద్యార్థులు ప్రస్తుతం కళాశాలలో అధ్యాపకులుగా కూడా పనిచేస్తున్నారని ఇది తమ కళాశాలకు గర్వకారణమని కొనియాడారు. చదువుకున్న చోటే ఉద్యోగాలలో రాణించడం అనేది సంతోషదాయకమన్నారు. కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు వివిధ హోదాలలో స్థిరపడి, కళాశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించి కళాశాల రుణాన్ని తీర్చుకోవడానికి ప్రయత్నం చేయాలన్నారు. పూర్వ విద్యార్థులు కళాశాలతో తమకున్న అనుభూతులను నెమరు వేసుకుంటూ అధ్యాపకుల యొక్క కృషిని కొనియాడారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయంగా కార్యక్రమాలు చేయడానికి భాగస్వాములు అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాస పాత్రుడు, అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చింతపల్లి ఏపీఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి ఆత్మహత్య.

ఉరి వేసుకుని తనువు చాలించిన మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థి.



**చింతపల్లి ఎన్ పవర్ జూలై 3.**అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లిలోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కళాశాలకు చెందిన బాలుర వసతి గృహంలో ఉంటూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న ఓ విద్యార్థి శుక్రవారం ఉదయం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ?కళాశాల ప్రిన్సిపాల్ రామేశ్వరం అందించిన ప్రాథమిక వివరాల మేరకు అల్లూరి జిల్లా, పెదబయలు మండలం, లింగేటి పంచాయతీ పరిధిలోని మొయ్యలగుమ్మి గ్రామానికి చెందిన చలపతి కుమారుడు సీదరి అనిల్ (17) ఇక్కడి ఏపీఆర్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ?శుక్రవారం ఉదయం అనిల్ తన హాస్టల్ గదిలో ఉరివేసుకోగా, సహచర విద్యార్థులు అందించిన సమాచారంతో వెంటనే ప్రిన్సిపాల్ రామేశ్వరం విద్యార్థిని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో, మృతదేహాన్ని ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. ఈ విషాద ఘటనపై వెంటనే విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం పంపినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.?విద్యార్థి ఆత్మహత్య ఘటనపై కళాశాల యాజమాన్యం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అయితే, అనిల్ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు.

# చింతపల్లి ఏపీ ఆర్ కళాశాల విద్యార్థి మృతి పట్ల




విచారణ చేపట్టాలని గిరిజన సంఘాలు, ఎస్ఎఫ్ఐ డిమాండ్.

**చింతపల్లి పెన్ పవర్ జూలై 3.** అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలు మండలం, లింగేటి పంచాయతీ, మోయాలగుమ్మి గ్రామానికి చెందిన సిందేరి చలపతి, జానకి దంపతుల కుమారుడు సిందేరి అనిల్ (ఇంటర్ మొదటి సంవత్సరం, ఎంపీసీ) చింతపల్లి ఏపీఆర్ కళాశాలలో ఇటీవలే చేరాడు. కుటుంబ సభ్యులు మరియు విద్యార్థి ప్రజా సంఘాలు తెలిపిన వివరాల ప్రకారం, మూడు రోజుల క్రితం కళాశాలలో చేరి హాస్టల్‌లో ఉంటున్న అనిల్ జూలై 3న హాస్టల్‌లో మృతి చెందినట్లు సమాచారం. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

ఎదిగొచ్చిన కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

ఈ ఘటనపై ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి సాగిన చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ, మాట్లాడుతూ మృతి చెందిన సిదేరి అనిల్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధులుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి మృతికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులెవరైనా ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖతో పాటు ఉన్నతాధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి,

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి చల్లంగి వినయ్, కుటుంబ సభ్యులు, సిదేరి చలపతి, జానకి, గ్రామస్తులు వంతల రాంబాబు, సిదేరి మల్లేష్, వంతల రమేష్, వంతల పాపారావు,మరియు మాజీ ఎంపీపీ వంతల బాబురావు, వంతల బుజ్జిబాబు, మాజీ ఎంపీపీ వంతల అప్పారావు తదితరులు పాల్గొని మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.




## అక్రమ రవాణాపై నిరంతర నిఘా.ఎల్విన్ పేట ఎస్ఐ



**గుమ్మలక్ష్మీపురం జూలై 03పెన్ పవర్.**మండలంలో ఎల్విన్ పేట అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద ఎస్సై శివప్రసాద్ తమ సిబ్బందితో శుక్రవారం వాహన తనిఖీలు చేసారు.ఈ మేరకు ఎస్సై శివ ప్రసాదు మాట్లాడుతూ,ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతం కావడంతో నిరంతరం అప్రమత్తం గా నిఘా ఉంటునమన్నారు.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పత్రాలు తనిఖీచేసి వివరాలు నమోదు చేసుకుంటునామని. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నమని శివప్రసాద్ అన్నారు.ు

## సీజనల్ వ్యాధులపై షిర్డీ సాయి విద్యార్థుల అవగాహన సర్వే



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 03;**ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున వాటిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఆలమూరు మండలం చెముడులంక శ్రీ షిర్డీ సాయి విద్యానికేతన్ విద్యార్థులు చేపట్టారు. శుక్రవారం చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఎన్.లక్ష్మీ స్నేహ, డాక్టర్.అనంత రామకృష్ణ, డాక్టర్ టి.మాధురి లు వైద్య ఉద్యోగులతో కలిసి ఈ పాఠశాల చిన్నారులు గ్రామంలోని ఇంటింటికి తిరిగారు. సీజనల్ వ్యాధులపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అవి రాకుండా చేపట్టవలసిన చర్యలు వంటి విషయాలను వివరించారు.వీటికి సంబంధించి ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఉమా రాణి మాట్లాడుతూ తమ పాఠశాలలో సిబిఎస్‌సి ఐదు,ఆరు తరగతులు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ప్రాజెక్టు ఆధారిత అభ్యాసంలో భాగంగా ఇలా గ్రామాల్లో వైద్య అధికారుల సహకారంతో పర్యటన కార్యక్రమం చేపట్టారన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వాస్తవ పరిస్థితులను అవగాహన కల్పించుకోవడంతోపాటు విద్యార్థుల్లో ఆలోచన శక్తి,సామాజిక బాధ్యత పెంపొందించడానికి ఈ కార్యక్రమం రూపొందించామన్నారు. పుస్తకాల్లోని విజ్ఞానంతో పాటు జీవితాన్ని నేర్పించే అనుభవాలను కూడా విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని గ్రామాలలో తరుచూ వచ్చే సీజన్‌ల్ వ్యాదులకు సంబంధించిన సర్వే చేపట్టారన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన వైద్య బృందానికి,ఉపాధ్యాయులకు ఉమారాణి కృతజ్ఞతలు తెలిపారు.

## రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం




- సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర.
- పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలన్న జడ్పీ చైర్పర్సన్.
- వివిధ శాఖల అధికారులకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నిలదీసిన ప్రజా ప్రతినిధులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 03.**ముంచంగిపట్టు మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శుక్రవారం రసాభాసగ జరిగింది. పశుసంవర్ధక శాఖ పై జరిగిన చర్చలో మండలంలో మూడు గోశాలలు మంజూరు అయిన నేటికీ నిర్మాణం చేపట్టలేదని, గోశాలలో నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రజా ప్రతినిధులు కోరారు. పాడి రైతులకు లోన్లు మంజూరు చేయాలని అధికారులకు తెలిపారు. విద్యాశాఖ పై చర్చలో భాగంగా మండలంలో 19 మోడల్ పాఠశాలలు మంజూరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. మండలంలో 91పాఠశాలలో ప్రహరి గోడ నిర్మించాల్సి ఉందని, జోలపుట్టు పాఠశాలలో విద్యార్థులకు సీట్లు ఉన్నప్పటికీ వసతి భవనం కొరతగా ఉందన్నారు. బొంద్రుగూడ పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు అందుబాటులో ఉంచాలని జోలపుట్టు ఎంపిటిసి కమల అన్నారు. బాలికల పాఠశాలలో విద్యార్థినులకు సీట్లు పెంచడం జరిగిందని ఎ టి డబ్ల్యూ స్వర్ణలత తెలిపారు. సర్వ సభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ.. విద్యా శాఖ నిర్లక్ష్యం ఉంటే రేపటి భవిష్యత్తు నష్టపోతుందని అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జెడ్పీనిధుల నుంచి 2 కోట్ల 60 లక్షల రూపాయలు కిచెన్ షెడ్, డైనింగ్ హాల్స్ నిర్మాణానికి నిధులు కేటాయించమన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఎంతో ప్రయాసపడి నిధులు విడుదల చేయిస్తే ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. లబ్బూరు ఏకలవ్య పాఠశాల సిబ్బంది సర్వ సభ్య సమావేశంలో రాకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకలవ్యలో తీవ్ర నీటి సమస్య ఉందని, నీటి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సభ్యులు చైర్పర్సన్ ను కోరారు. రంగబయలు పంచాయితీ పరిధిలో పలు పాఠశాలలో గాలి వానకు రేకులు ఎగిరిపోవడంతో వెంటనే మరమ్మతులు చేపట్టాలని వైస్ ఎంపీపీ భాగ్యవతి సభ ముందుకు తెచ్చారు. అదేవిధంగా మండలంలో 19 రోడ్లు పూర్తి చేశారు కానీ కనీసం పిలవలేదని, రోడ్డు శంకుస్థాపన పై ప్రోటోకాల్ పాటించకపోవడంపై సంబంధిత అధికారులపై జెడ్పి చైర్ పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనులో నాణ్యత పాటించాలన్నారు. సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సభ ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే ధర్మారావు, వైస్ ఎంపీపీ1 పాటుబోయి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ2 భాగ్యవతి, ఎంపిటిసి లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యమే అభివృద్ధికి ఆటంకం



అభివృద్ధి పనుల జాప్యంపై అధికారుల మీద జెడ్పీ చైర్ పర్సన్ ఆగ్రహం

**ముంచంగిపుట్టు పెన్ పవర్, జూలై 03.**అభివృద్ధికై నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించిన సక్రమంగా అవి పూర్తి చేయడంలో పంచాయతీరాజ్, ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగాలు, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముంచంగిపుట్టు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ అరిసెల సీతమ్మ అధ్యక్షతన జరిగింది. ఎంపీడీవో ధర్మారావు సభను నడిపించారు. ఈ సందర్భంగా ముంచంగిపుట్టు మండలంలో నత్తనడకన సాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీటీసీలు నిరసన వ్యక్తం చేసిన నేపథ్యంలో సుభద్ర స్పందిస్తూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం నానా ప్రయాసపడి నిధులు విడుదల చేయిస్తే ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని నిలదీశారు. అభివృద్ధి చేసేందుకు నిధులు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు చూస్తాం గతంలో కానీ..నిధులు ఉండి కూడా పనులను ముందుకు సాగనివ్వకుండా అధికారులే జాప్యం చేయడం ఎక్కడా చూడలేదని, ఇదొక వింత పరిస్థితి ముంచంగిపుట్టులో ఎదురవుతుందన్నారు. దీనివలన మండలం పూర్తిగా అభివృద్ధికి దూరంగా ఉంటుందని గ్రామాల అభివృద్ధి కోసం తాము నిరంతరం ప్రయత్నం చేస్తుంటే ఆ పనులను నిబంధనలకు అనుగుణంగా సమయానికి పూర్తి చేయడంలో అధికారులు మాత్రం సిద్ధంగా ఉండకపోవడమే దురదృష్టకరమన్నారు. అధికారుల నిర్లక్ష్యం ముంచంగిపుట్టు మండలం మొత్తం మీద పడుతుందని గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని చెప్పారు. మన ప్రాంత అభివృద్ధి గురించి మనమే కృషి చేయకపోతే ఇంకెవరు పాటుపడతారో చెప్పాలని అధికారులను ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో పనిచేస్తున్న చాలామంది అధికారులు గిరిజనులు అయినా సరే మన ప్రాంతం అభివృద్ధి కోసం కనీసం స్పృహ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. నిధులను తీసుకురావడం ఒక ఎత్తు అయితే వాటితో అభివృద్ధి చేయడం మరో ఎత్తు అన్నారు. నిధులు తీసుకురావడం వరకే తమ బాధ్యతని, దాన్ని క్షేత్రస్థాయిలో పనులు చేపించి అభివృద్ధికి కృషి చేయాల్సింది అధికారులేనని చెప్పారు. మన ప్రాంతాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని దీనికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు ఐక్యంగా పనిచేస్తేనే సాధ్యమవుతుందన్నారు. చాలా చోట్ల పాఠశాల లేక ఇబ్బందులు పడుతుంటే కనీసం విద్యాశాఖ స్పందించడం లేదని పేర్కొన్నారు. పాఠశాల నిర్మాణం పూర్తి కాకపోవడం ఇబ్బందులు పడుతున్నారని అవి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విద్యాశాఖ నిర్లక్ష్యంగా ఉంటే రేపటి భవిష్యత్తు నష్టపోతుందని అధికారులు అర్థం చేసుకోవాలని చెప్పారు.

## కల్వర్టు లేక స్కూల్ పిల్లల అవస్థలు

వర్షాకాలంలో ప్రాణాలను పణంగా పెట్టి వాగు దాటుతున్న విద్యార్థులు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూలై 3:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ పరిధిలోని జర్రెల కొత్తూరు పీవీటీజీ గ్రామంలో కల్వర్టు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ సమీపంలోని వాగుపై వంతెన లేకపోవడంతో ప్రతి వర్షాకాలంలో చిన్నారులు ప్రాణాలను పణంగా పెట్టి పాఠశాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.వర్షాలు కురిసినప్పుడల్లా వాగు ఉప్పొంగి ప్రవాహం ఉధృతంగా మారుతుండటంతో విద్యార్థులు పెద్దల సహాయంతోనే నీటిని దాటుతున్నారు. కాలుజారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల సమయంలో వాగు రెండు ఒడ్డులు కోతకు గురవడంతో నెలరోజుల నుంచి రెండు నెలల వరకు విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోందని గ్రామస్థులు తెలిపారు.ఈ సమస్య వల్ల చిన్నారుల విద్యకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే కల్వర్టు నిర్మించాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ మేరకు జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కల్వర్టు నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టి గిరిజన విద్యార్థుల ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్థులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అసంపూర్తిపరులకు అదనపు నిధులు మంజూరు

- ఆగిన జీవీఎంసీ కళ్యాణ మండపం పనులు - 89 లక్షల నిధులు మంజూరు తో పనులు పునః ప్రారంభం
- అధికారులతో పరిశీలించి
- ఎమ్మెల్యే వెలగపూడి



**విశాఖ తూర్పు,పెన్ పవర్, జులై 3**: జీవీఎంసీ 11వ వార్డు లో సుమారు 6 కోట్ల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న జీవీఎంసీ కళ్యాణమండపం పనులు అసంపూర్తంగా నిలిచిపోవడంతో నిలిచిన పనులు వేగవంతం చేయాలని సరవేగంగా కళ్యాణ మండపం వాడుకలోనికి తీసుకురావాలని ఉద్దేశంతో అధికారులతో మాట్లాడి 89 లక్షల రూపాయలు మంజూరు,రిటైండర్ ద్వారా పనులు కేటాయించి పనులు త్వరగా పూర్తి చేయాలని, అధికారులతో శుక్రవారం ఎమ్మెల్యే వెలగపూడి పరిశీలించారు.

రెండు నెలల వ్యవధిలో కళ్యాణ మండపం పనులు పూర్తి చేయాలని ఈవీఎంసీ అధికారులను ఆయన ఆదేశించారు.

మూడు అంతస్తులు సెల్లార్ నిర్మాణంతో ఉన్న కళ్యాణమండపం.మొదటి రెండు అంతస్తుల పనులు పూర్తి చేయాలని, సంపూర్తి పనులకు గల కారణాలను అధికారులను నేను అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో ఈస్ట్ జోన్ కమిషనర్ శివ ప్రసాద్, డి ఇ చంద్రమౌళి.ఎ ఇ పవన్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు,ఏపీ ఎం ఎస్ ఎమ్ ఇ డైరెక్టర్ ముగడ రాజారావు,మద్దిల రాజశేఖర్, ఒమ్మి అప్పలరాజు,గాడి సత్యం, కాకి గంగరాజు, ఏడువాక సన్యాసిరావు, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

